

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నల్గొండ యాదాద్రి సూర్యాపేట
మంగళవారం 24 ఫిబ్రవరి 2026 పేజీలు 8

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

# దేశ ప్రయోజనాలకు విరుద్ధం



**యూరియా యాప్‌ను తొలగించి**
**పాత విధానంలోనే సరఫరా చేయాలి**
**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి**
**సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి**

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న వైఖరి దేశ ప్రయోజనాలకు విరుద్ధమని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అమెరికా విధించిన సుంకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం గట్టి వైఖరి అవలంబించలేదని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపిందన్నారు.సోమవారం నల్లగొండలోని పార్టీ జిల్లా కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని ధోరణి, లొంగుబాటు రాజకీయాల వల్ల వాణిజ్య ఒప్పందం దేశానికి అగ్నిపరీక్షగా మారిందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కారణంగా దేశీయ పరిశ్రమలు దెబ్బతినే ప్రమాదం ఉందని, ముఖ్యంగా రైతులు, చిన్న వ్యాపారులు నష్టపోయే పరిస్థితి ఆవేదన వ్యక్తం చేశారు. దిగుమతులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ తగ్గిపోతుందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్‌పిటీసీ ఎన్నికల్లో అధిక స్థానాల్లో పోటీ చేసి విజయాలు సాధించే దిశగా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ మంచి (మిగతావార్త 2వ పేజీలో )

## పనులను ప్రాధాన్యత క్రమంలో

# పూర్తిచేయాలి

**నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన పనులను ప్రాధాన్యత క్రమంలో, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న అంగన్వాడి కేంద్రాలు, మూత్రశాలలు, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాల ప్రహరీ గోడలు, కాంపౌండ్ గోడలు, మూత్రశాలల నిర్మాణం వంటి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. చిన్నారులు,విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందేలా నాణ్యతతో పనులు చేయాలని సూచించారు.అదే విధంగా పీఎం శ్రీ పాఠశాలలు, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయాలని , యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ డి ఎఫ్, ఎంపీ లాడ్స్ నిధులతో చేపడుతున్న పనులు (మిగతావార్త 2వ పేజీలో )

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



**సూర్యాపేట కలెక్టరేట్, మేజర్ న్యూస్:**ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూసమస్యలకి సంబందించి 48దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారి 8, వైద్య ఆరోగ్య శాఖ అధికారి 7, డిఆర్ డిఓ 6 మిగిలిన 30 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 99 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ప్రజావాణి కార్యక్ర మానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు ,మహిళా, శిశు సంక్షేమ అధికారి కే. నర్సింహా రావు,, డి ఎస్ సి డి ఓ కే. దయానంద రాణి,,డి ఈ ఓ ఆశోక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్అధికారులు, సిబ్బంది, హాజరైనారు.

## సంత్ సేవాలాల్ మహారాజును ఆదర్శంగా తీసుకోవాలి



**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నీతి, నిజాయితీ, ధర్మం వంటి సత్యమార్గాలు బోధించిన సంత్ సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని సమాజం ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సంత్ సేవాలాల్ మహరాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో నిర్వహించిన సంత్ సేవా లాల్ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ లంబాడా,గిరజన జాతిలోని మూఢనమ్మకాలను పారద్రోలి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో రూపొందించిన రాజ్యాంగం, హక్కులు , ప్రభుత్వ పథకాలను పేద, నిమ్న వర్గాలకు అందించేందుకు ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు .ఎస్టీ, బంజారాలకు సమాజ స్థితిగతులను తెలియజేశారని, సంత్ సేవాలాల్ నీతి, న్యాయం, ధర్మాన్ని పాటించాలన్న వారి మార్గదర్శకాలను, ఆయన (మిగతావార్త 2వ పేజీలో )

# రాష్ట్ర పోలీసు క్రీడల్లో సూర్యాపేట జిల్లా పోలీస్ క్రీడాకారుల ప్రతిభ

## జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:** తెలంగాణ 4వ రాష్ట్ర పోలీసు క్రీడా పోటీల్లో సూర్యాపేట జిల్లా పోలీస్ క్రీడాకారులు వివిధ క్రీడల్లో ప్రతిభ చూపారని ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు.హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్ నందు నిర్వహించిన ఈ క్రీడల్లో యాదాద్రి జోన్ తరపున జిల్లా పోలీసు క్రీడాకారులు కబడ్డీ, వాలీబాల్, బ్యాట్మెంటెన్, కోకో, అథ్లెటిక్స్ క్రీడల నందు ప్రాతినిధ్యం వహించారు. జిల్లా పోలీసు నుండి ప్రాతినిధ్యం వహించి బహుమతులు పొందిన పోలీస్ క్రీడాకారులు సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ ఐపిఎస్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, వీరిని ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని, మరిన్ని పతకాలు గెలిచి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు.రాష్ట్ర స్థాయి క్రీడల్లో యాదాద్రి జోన్ కబడ్డీ పోటీల నందు మహిళా విభాగంలో ప్రథమ స్థానం, వాలీబాల్ పోటీల నందుమహిళా విభాగంలో తృతీయస్థానం సాధించింది, బ్యాట్మెంటన్ నందు మహిళా విభాగంలో తృతీయ స్థానం సాధించి బహుమతులు గెలుచుకోవడం జరిగింది. కబడ్డీ క్రీడ జట్టు నందు సూర్యాపేట జిల్లా నుండి మహిళా కానిస్టేబుళ్లు దీపిక, అనూష, శిరీష, దివ్యభారతి జట్టు నందు ఉన్నారు. అలాగే వాలీబాల్ జట్టు నందు మహిళా కానిస్టేబుల్ లు లావణ్య, ప్రియాంక, దివ్యభారతి, దీపిక, ప్రవల్లిక, అనూష, శిరీష ప్రాతినిధ్యం వహించారు. బ్యాట్మెంటన్ విభాగం నందు మహిళా కానిస్టేబుల్ అనూష ,తృతీయ స్థానం సాధించి బహుమతి గెలుచుకోవడం జరిగింది. పురుషుల విభాగంలో అథ్లెటిక్స్ నందు ఆర్ఎస్ఐ మహేష్ 1500 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, ఐదు కిలోమీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే కానిస్టేబుల్ స్వామి జావేల్లింగ్ త్రో నందు గోల్డ్ మెడల్ సాధించారు.

**జాతీయస్థాయి పోలీస్ క్రీడలకు ఎంపిక..**

జాతీయస్థాయి పోలీసు క్రీడా పోటీలకు జిల్లా పోలీసు నుండి పోలీసు క్రీడాకారులు ఎంపికైనారు. కబడ్డీ జట్టులో ప్రాతినిధ్యం వహించిన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు చెందిన మహిళా కానిస్టేబుల్ దీపిక, జిల్లా ఆర్మ్డ్ పోలీసు విభాగానికి చెందిన మహిళా కానిస్టేబుళ్లు అనూష, శిరీష లు జాతీయ స్థాయిలో జరగనున్న కబడ్డీ పోలీసు క్రీడా పోటీలకు ఎంపికైనారు. జాతీయ స్థాయిలో జరగనున్న వాలీబాల్ పోటీలకు జిల్లా ఆర్మ్డ్ పోలీసు విభాగానికి చెందిన మహిళా కానిస్టేబుల్ లావణ్య ఎంపికయ్యారు, కోకో క్రీడా పోటీలకు జిల్లా ఆర్మ్డ్ పోలీసు విభాగానికి చెందిన మహిళా కానిస్టేబుళు దివ్యభారతి ,అనూషఎంపికైనారు.జిల్లా పోలీస్ క్రీడాకారులకుజిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జానయ్య సారథ్యం వహించారు. ఈ సందర్భంగా బహుమతులు పొందిన పోలీస్ క్రీడాకారులను జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీ ఎస్ తన కార్యాలయం నందు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభ చూపాలని జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఏ స్థాయిలో ప్రతిభచూపినా వారికి పోలీస్ క్రీడాకారులకు సర్వీస్ నందు ఇంక్రి మెంట్లు నమోదు అవుతాయని అలాగే ప్రమోషన్ విషయంలో ముందుండే అవకాశం ఉందని తెలియజేశారు.కార్యక్రమం నందు ఎస్పీ వెంట అదనపు ఎస్పీ లు రవీందర్ రెడ్డి జనార్ధన్ రెడ్డి డిఎస్పి నరసింహ చారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జానయ్య, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్, ఉన్నారు.

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం దేశ ప్రయోజనాలకు విరుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

విజయాలు సాధించిందని, అదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో కూడా అధిక స్థానాలు కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ సాగు కోసం ఇప్పటికైనా రైతులు ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని పాత విధానంలోనే పారదర్శకంగా, అక్రమాలకు తావు లేకుండా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి పబ్బు వీరాస్వామి అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రావణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఉజ్జని యాదగిరిరావు, బొల్గురి నర్సింహా, బంటు వెంకటేశ్వర్లు, తీర్పారి వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్యలి తదితరులు పాల్గొన్నారు.

## పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేయాలని చెప్పారు.రెవిన్యూ అదనపుకలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి ఎలక్ట్రిసిటీ ఈడబ్ల్యుఐడీసీ తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులు,తదితరులు హాజరైయ్యారు.

## సంత్ సేవాలాల్ మహారాజును ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సంత్ సేవాలాల్ మహారాజ్‌జయంతి ఉత్సవాలను జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన మేయర్ బుర్రి చైతన్య మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక గురువని, సేవ, ధర్మం సమ భావనలను బోధించారని, సత్సంగ్ ద్వారా సమాజాన్ని మంచి మార్గంలో పయనించేందుకు కృషి చేశారని అన్నారు. సమావేశానికి ప్రవీణ్ నాయక్ అధ్య క్షత వహించి మాట్లాడగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, లంబాడ హక్కుల రాష్ట్ర వర్కిం గ్ ప్రెసిడెంట్ సక్కు నాయక్,ఎరుకల సంఘం అధ్య క్ష్యులు నరసింహ తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ , తహసిల్దార్ పరశురాం ,కార్పొరేటర్లు దీప్లా నాయక్, నాగార్జున, రవి నాయక్, ఇతర లంబాడా సంస్థల ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మేయర్ , డిప్యూటీ మేయర్, తదితరులు సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ప్రమాదాల నివారణపై ఎస్పీ శరత్ చంద్ర పవార్ దిశానిర్దేశం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్ :**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను ప్రాణప్రదంగా పాటించాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని గాలి జంగయ్య ఫంక్షన్ హాల్ వేదికగా నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు అత్యంత క్రమశిక్షణతో, విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గత ఏడాది జిల్లాలో జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారిలో 90 శాతం మంది ద్విచక్ర వాహనదారులేనని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్రంపోడ్ ప్రాంతంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను ప్రస్తావిస్తూ.. అతివేగం, అజాగ్రత్తే ఇందుకు ప్రధాన కారణాలని విశ్లేషించారు. "మీ ఒక్కరి మరణం మీ మొత్తం కుటుంబాన్ని అనాథను చేస్తుంది. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్‌లో సెల్ ఫోన్ వాడటం వంటి నేరాలపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కళా బృందం ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రోడ్డు ప్రమాదాలు ఒక కుటుంబంలో ఎలాంటి విషాదాన్ని నింపుతాయో కళాకారులు తమ పాటలు మరియు లఘు నాటికల ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. ఎస్పీ గారు కళాకారుల ప్రదర్శనను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న వారందరితో రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామని భారీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సదస్సులో డిఎస్పీ శ్రీనివాస్, సిఐ నవీన్ కుమార్, రోడ్ సేఫ్టీ రిటైర్డ్ సిఐ అంజయ్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రవర్తి, స్థానిక ఎస్సై వెంకన్న పాల్గొన్నారు. డాక్టర్ చక్రవర్తి ప్రమాద సమయంలో చేయాల్సిన ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, ఆటో మరియు డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి ఎమ్మెల్యే మందుల సామేల్



**మోత్కూర్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని రంగాల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. నూతనంగా ఎన్నికకాబడిన మోత్కూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు, విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. మోత్కూర్ మున్సిపాలిటీలో 9 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలుపొందడం శుభపరిణామమని, ఓడిపోయిన అభ్యర్థులు నిరాశ చెందకూడదని వారిని పార్టీ మర్చిపోదని,ఆ వార్డుల ఇన్ ఛార్జ్ లుగా కొనసాగించనున్నట్లు తెలిపారు. 25 కోట్ల రూపాయలతో రోడ్ల విస్తరణ చేసినట్లు చెప్పారు. మోత్కూర్ ను సుందరీకరణగామార్చడమే ప్రధాన లక్ష్యం అన్నారు. బృందావన కాలువను త్వరలో మరమ్మత్తులు చేపట్టనున్నట్లు, దోమల బెడద నివారించనున్నట్లు, మోత్కూరు చెరువులోకి డ్రైనేజీ నీరు కలవకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చైర్మన్ గడ్డం స్వప్న కు సహకరించి మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడనున్నట్లు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కౌన్సిలర్లతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ నూతన పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ జి లక్ష్మీనర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, సమీర్,పి శ్రీనివాస్ రెడ్డి, మందుల సురేష్, బాలరాజు, నర్సింహ, పద్మ, జయశ్రీ, కాంగ్రెస్, పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 54 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 26, పంచాయతీ శాఖ 7,ఇరిగేషన్ 5,ఎలక్ట్రిసిటీ 3, ఎంప్లాయిమెంట్ టీమ్ 3, వ్యవసాయ 2, ఈఈ డివిజన్ 2,మున్సిపాలిటీ 2, గ్రామీణాభివృద్ధి శాఖ 2, ఎస్సీ కార్పొరేషన్, సంక్షేమ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ,జెడ్పీ సి.ఈ.ఓ శోభ రాణి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాటకు కట్టుబడి నిధులు మంజూరు చేయిస్తా





**కోదాడ పట్టణాన్ని అభివృద్ధి లో అగ్రగామిగా ఉంచుతా**

**నూతన పాలకవర్గం సమిష్టిగా పనిచేసే ప్రజల మన్ననలు పొందాలి**

**ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి.**

**చైర్ పర్సన్ గా కుసుమా బాబు, వైస్ చైర్మన్ మల్లీశ్వరులు బాధ్యతల స్వీకరణ**

**కోదాడ, మేజర్ న్యూస్:** మున్సిపల్ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో కోదాడ మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి కోదాడను అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచుతానని,అందుకు పాలకవర్గం సమిష్టిగా పనిచేసే ప్రజల మన్నలలో పొందాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తంఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి అన్నారు.సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గా కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ గా దేవరపల్లి మల్లేశ్వరిలు పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారిని అభినందించి మాట్లాడారు. పట్టణాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీగా కోదాడలో నిలపాలి అన్నారు. ఆదర్శవంతంగా పనిచేసి కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ పదవులకు వన్నె తేవాలన్నారు. పట్టణ అభివృద్ధిలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేలేపల్లి చందర్రావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, కౌన్సిలర్లు , మున్సిపల్ అధికారులు, అల్తాఫ్హేను, రావెళ్ల కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన చైర్పర్సన్ వైస్ చైర్మన్ పాలకవర్గ కౌన్సిలర్లను పలువురు అభినందించారు.

## నిరుపేదలకు గూడు కల్పించేది కాంగ్రెస్ ప్రభుత్వమే...!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** నిరుపేదలకు గూడు కల్పిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్థానిక సర్పంచ్ లపంగి నరసింహ అన్నారు. ఆదివారం గ్రామంలో రావుల పాండు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేదలకు ఇందిరమ్మ ఇళ్ల రూపంలో వారి కల సహకారమైందని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, లపంగి నరసింహ, పాపారావు, గ్రామ శాఖ అధ్యక్షులు కరింగు నరసింహ ,యాదయ్య రాములు , సిరుపంగి శ్రీనివాస్ వార్డు సభ్యులు లపంగి మహేందర్, వల్లపు భాస్కర్ , ప్రదీప్రావు ,శీను ,వడ్డే లోకేష్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల దాడిలో పసికందు బలి



మర్రిగూడ, మేజర్ న్యూస్: కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా జరిగిన దాడిలో రెండు నెలల చిన్నారి మృతి చెందడం అత్యంత దారుణమని, ఇది పూర్తిగా అధికార దర్పంతో జరిగిన హింసాత్మక ఘటన అని (బీఆర్ఎస్) నాయకులు నగేష్ ఊరి పక్క ఆరోపించారు. మర్రిగూడ మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ పాలనలో పేదల ప్రాణా లకు విలువ లేకుండా పోయింది. అధికార పార్టీకి చెందిన సర్పంచ్, అగ్ర కుల నాయకుల దాడిలో రెండు నెలల చిన్నారి ప్రాణాలు పోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం" అని తీవ్రంగా విమర్శించారు. ఇక పోలీ సుల వ్యవహారంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,"దాడి చేసినవారు కాంగ్రెస్ నాయకులని చెప్పి ఫిర్యాదు కూడా తీసుకోకపోవడం దుర్మార్గమని అన్నారు.

## ఘనంగా దుర్గమ్మ తృతీయ వార్షికోత్సవం..



**నూతనకల్,మేజర్ న్యూస్:**మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో దుర్గమ్మ పండుగ తృతీయ వార్షికోత్సవాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పాండవుల లింగయ్య దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో దుర్గమ్మ పండుగ వేడుకలను నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యూత్ సంఘాల నాయకులు,భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన చదువుతో మాత్రమే లక్ష్యాలను చేరుకోగలం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి కళాశాల ప్రధానాధ్యాపకులు సాగి శైలేంద్ర కుమార్ శర్మ అధ్యక్షతన కార్యక్రమాన్ని కొనసాగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన చదువుతో సరైన లక్ష్యాలను ఎంపిక చేసుకున్నప్పుడు వాటిని సులువుగా చేరుకోగలరని విద్యార్థులకు ఉపోద్ఘించారు. విద్యార్థులు రాబోవు ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు శ్రద్ధగా చదివి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మంచి ఫలితాలు పొందాలని అలాగే తమ తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య బృందం కరస్పాండెంట్ ముద్దం నరసింహ గౌడ్, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, కొప్పు నాగరాజుగౌడ్, ముద్రబోయిన మల్లేష్, కావటి సత్తయ్య, తరాల శ్రీశైలం, అధ్యాపకులు బ్రహ్మాచారి, గణేశ్, రాజు, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ చారి,ప్రథమ, ద్వితీయ సంవత్సరపు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి క్షీరాభిషేకం



వలిగొండ. మేజర్ న్యూస్: పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాలాభిషేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట కట్టుబడి సబ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ సలహాదారులు చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, వార్డు మెంబర్ బత్తిని నాగేష్ గౌడ్, పంజాల రమేష్, కదిరేని స్వామి, మల్ల వెంకటేశం, ఎక్కల దేవి శ్రీనివాస్, కొండూరు నీలమ్మ, ఐటి పాముల పుష్ప, కొండూరు శ్రీరాములు, సత్తయ్య, కన్నెకంటి శ్రీనివాసచారి, ఎదురుగట్ల యాదగిరి, చిన్న యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, సుంకి కృష్ణమూర్తి, సుంకి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు

**ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు**

**పరీక్షా కేంద్రాల వద్ద163 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.**

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఇంటర్ వార్షిక పరీక్షలు జరిగే పరీక్ష కేంద్రాల వద్ద తహసీల్దార్ లు బి యన్ ఎస్ ఎస్ -163 సెక్షన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 25 నుండి మార్చి 18 వరకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో బీఎన్ఎస్ఎస్- 163 సెక్షన్ అమలు చేయాలని తహసిల్దారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

## హైకోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన సంగిశెట్టి



**వలిగొండ, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సోమవారం హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయడం పట్లమలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ హర్షశీ వ్యక్తం చేశారు ఉద్యమకారుల త్యాగాలు అమరుల బలిదానాలు ఎప్పటికైనా చరిత్రలో లిఖించబడు తాయి అనేదానికి హైకోర్టు తీర్పు నిదర్శనం అన్నారు హైకోర్టులో ఉద్యమకారులు పిటిషన్ దాఖలు చేయడం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## హుండీ ఆదాయం రూ. 26,73,578



చౌటుప్పల్, మేజర్ న్యూస్: మండల పరిధి దండు మల్కాపురం శివారులోనీ శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థాన హుండీల ఆదాయన్ని సోమవారం లెక్కించినట్లు కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు తెలిపారు.దేవాదాయ ధర్మదాయ శాఖ నల్గొండ సహాయ కమిషనర్ పర్యవేక్షణలో నిర్వహించారు.7 నెలల 20రోజులకుగాను హుండీలు మొత్తం ఆదాయం రూ. 26,73,578లు వచ్చిందనీఆయన వెల్లడించారు.ఇందులోనోట్లు రూ 25,31,868,నాణేములు రూ. 1,41,710 లెక్కించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సేవా సమితి, అర్చకులు, పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి వార్డు అభివృద్ధికి కృషి చేయాలి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**పట్టణంలో 23వ వార్డును ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఆదర్శవార్డుగా తీర్చుదిద్దుతాం వార్డు అధికారులతో 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ మాట్లాడుతూ 23వ వార్డు ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం మున్సిపల్ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి 23వ వార్డు అభివృద్ధి విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని 23వ వార్డు అభివృద్ధి దాత మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ తెలిపారు, సోమవారం వార్డు ఆఫీసర్ అనిల్ నాయక్, మహిళా సంఘాలు ఆర్పీలు, వాటర్ సప్లై సిబ్బంది, సానిటేషన్ సిబ్బంది జవాన్, స్ట్రీట్ లైట్ల సిబ్బందిలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వార్డులో ఎన్ని స్ట్రీట్ లైట్లు ఉన్నాయి, ఐమాక్స్ లైట్లు ఎన్ని ఉన్నాయి, వార్డులో ఉన్న మురికి కాలువల పునర్నిర్మాణము, సిసి రోడ్ పునర్నిర్మాణం, ప్రజలకు వాటర్ సప్లై లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడడంతో పాటు 22 సంఘాల్లో ఐదు రెగ్యులర్ మహిళా సంఘాలకు మ్యాచింగ్ గ్రాంట్ రావడం జరిగింది, మిగిలిన 17 సంఘాలకు మ్యాచింగ్ గ్రాంట్ రాని సంఘాలకు వచ్చే విధంగా మీ వంతు ప్రయత్నం చేస్తామని అన్నారు, అలాగే వార్డులో ఉన్న సమస్యలు ఇతర పనుల విషయంలో ఆయా విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి అధికారులు మసమన్వయంతో పని చేసి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. 23వ వార్డు అభివృద్ధి విషయంలో రాజీ



లేదని, గుర్తించి అధికారులు ముందుకు సాగాలన్నారు. సమస్యలు లేకుండా వార్డును అభివృద్ధి చేసే విషయంలో అధికారులు ముందుండి ఆదర్శవంతమైన వార్డుగా తీర్చుదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో వార్డు అధికారి అనిల్ నాయక్, ఆర్ పి లు సుదర్శనం మంజుల, బొట్టు రాదా, నీటి సరఫరా సిబ్బంది, సానిటేషన్ ఇంచార్జ్ జవాన్ బర్రె శ్రీధర్, వార్డు పెద్దలు బండారు రవి వర్ధన్, ఐలాపురం బాబు, దర్గాయి దేవేం దర్, పోకల నాగరాజు, కడారి అనిల్, గాయపాక వెంకటేష్(సచిన్), బర్రె క్రాంతి, పెంబర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ బాలసురక్ష వాలంటీర్ సర్టిఫికెట్ తీసుకున్న ట్రైనర్




**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**హైదరాబాద్ హరిహర కళాభవన్ లో మెగా ఇంపాక్ట్ అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు 25కి పైగా అనుభవం కలిగిన మోటివేషనల్ స్పీకర్లతో నిర్వహించిన ఇంపాక్టు ప్రత్యేకంగా నారీ సెల్ ద్వారా ఆడపిల్లల భద్రత లో భాగంగా సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి బాల సురక్ష వాలంటీర్ వర్క్ షాప్ నిర్వహించారు, నేరేడుచర్ల కి చెందిన ట్రైనర్ వీరవెల్లి శ్రీలత బాలసురక్ష వాలంటీర్ కంప్లీట్ చేసుకుని ఇప్పటివరకు 20 కి పైగా స్కూళ్లలో బాలికలకు సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి పదివేల మంది బాల బాలికలకు అవేర్నెస్ కల్పించారు దీనికిగాను ఇంపాక్ట్ ఫౌండేషన్ నుంచి బాల సురక్ష వాలంటీర్ వీరవెల్లి శ్రీలతకు ప్రొఫెసర్ విశ్వనాథం చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది నేషనల్ ప్రెసిడెంట్ మాధవి నేషనల్ అడ్వైజర్ నళిని నేషనల్ ట్రైనింగ్స్ మమతా ఈ సందర్భంగా వీరవెల్లి శ్రీలతను ప్రశంసించడం జరిగింది, ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ హరిహర కళాభవన్ లాంటి పెద్ద వేదిక మీద తను సర్టిఫికెట్ తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వ్యక్తి చేశారు ఈ కార్యక్రమానికి జెడి లక్ష్మీనారాయణ జగన్ గురూజీ, వేణు భగవాన్ , నైనా జైస్వాల్ , అమోక్ దేశపతి, ప్రమీల్ అర్జున్, నల్గొండ రీజియన్ నుంచి నేషనల్ ప్రెసిడెంట్ సాయి కిరణ్ అంజిరెడ్డి కొత్త లక్ష్మణ్ సరిత భవాని ఎంతోమంది ప్రముఖ వ్యక్తులు పాల్గొన్నారు.

## దర్గా అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్సీ సత్యం



**చింతపల్లి, మేజర్ న్యూస్:** పీకే మల్లెపెల్లి హజ్రత్ అబ్బాస్ దర్గా ఉర్సు సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి. సత్యం దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపైన శివాలయం కింద దర్గా ఉండడం చాలా అరుదు అని ,ఈ దర్గా అభివృద్ధికి తన సహకారం ఎలప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ దర్గా ఉత్సవాలకు ఆహ్వానించినందుకు దర్గా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దర్గా ముత్తావలి చాంద్ పాషా, కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ . సత్యం నీ ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకటరెడ్డి, యాదగిరిరావును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సిపిఐ నాయకులు, దర్గా కమిటీ సభ్యులు ఉన్నారు. ఎమ్మెల్సీ సత్యం , మాజీ ఎమ్మెల్యేలు పల్ల .వెంకటరెడ్డి, యాదగిరి రావు కొండపైన ఉన్న మక్కా మహేశ్వర స్వామిని దర్శించుకున్నారు. దర్గా కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, సిపిఐ మండల కార్యదర్శి, సిపిఐ నాయకులు ,పికే.మల్లెపల్లి గ్రామ ప్రజలు, భక్తులు ఉన్నారు. సోమవారం భక్తులు కొండపైన మక్కా మహేశ్వర స్వామి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రభుత్వ భూమిలో ఐకెపి సెంటర్ ఏర్పాటు కోసం కేటాయించాలి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని పడమటి సోమవారం గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 57 లో 5 ఎకరాల 11 గుంటల ప్రభుత్వ భూమిని రైతుల కోసంఐకెపి సెంటర్ ఏర్పాటు చేయడానికి కేటాయించాలని సోమవారం గ్రామ రైతు సమన్వయ అధ్యక్షులు ఆల్వా బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రైతులు జిల్లా కలెక్టర్ హనుమంతరావుకువినతి పత్రం అందజేశారు.ఐకేపీ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని కేటాయించడానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య,గ్రామ ఉపసర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్,మాజీ ఆలయ చైర్మన్ వాకిటి బస్వరెడ్డి,నాయకులు గోరుకంటి బంగారయ్య ,బద్ధం బుక్షపతి,ఆల్వా యాదిరెడ్డి,వాకిటి ఆగిరెడ్డి, గుర్రం ఎల్లారెడ్డి,ఆల్వా అనంతరెడ్డి, కందడి రవీందర్ రెడ్డి,ఆకుల బసవయ్య, వాకిటి బసవ రెడ్డి,బొమ్మగోని నాగేశ్వర్, బొమ్మగోని ప్రభు గౌడ్, మీసాల భాస్కర్, తలారి ఆంజనేయులు ,గండు రాజు, ఆల్వా బలవంత రెడ్డి, ఆల్వా బాలకృష్ణారెడ్డి, మేగోటి ప్రవీణ్, జంగయ్య యాదవ్, దాసరి రమేష్, రామస్వామి,భాస్కర్ తోపాటు రైతులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ఉపేందర్ రెడ్డి కృషి



**ఆలేరు,మేజర్ న్యూస్:** ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలోని కాశి విశ్వేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం బోరు ఏర్పాటు చేయించిన టీపీసీసీ ప్రధానకార్యదర్శి,కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు,ఆలయ కమిటీ చైర్మన్ జనగామ ఉపేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తుతున్న నేపథ్యంలో ఆలయానికి వచ్చే భక్తులు,గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారంగా బోరు వేయించినట్లు తెలిపారు.ఆలయం వద్ద శుభ్రత,తాగునీటి సౌకర్యం కల్పించడం తన బాధ్యతగా భావించానని పేర్కొన్నారు.ఈ సందర్భంగాఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉపేందర్ రెడ్డి చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.భక్తులకు,గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ బోరు ఏర్పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**కోదాడ, మేజర్ న్యూస్:** విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మునిసిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి లను సోమవారం సంఘ కార్యాల యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కుసుమా బాబు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు పట్టణ అభివృద్ధి లో భాగ స్వా ము లు కావాలన్నారు. పట్టణ అభివృద్ధికి కి సూచనలు సలహాలు ఇవ్వా లన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సంఘానికి పేరు తేవాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెల్ల సీతా రామయ్య, జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు లు మాట్లాడుతూ మునిసిపల్ పాలక వర్గం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవర పల్లి మల్లేశ్వరి, కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి, యూనిట్ అధ్యక్షుడు వెనేపల్లి శ్రీని వాస్, రఘు, ఉన్నారు.

## మునుగోడు మండల పురోహితులకు అవార్డులు



**మునుగోడు,మేజర్ న్యూస్:**మునుగోడు మండల పురోహితులకు అరుదైన దక్కింది.మండల కేంద్రానికి చెందిన ఉప్పల అభిలాష్ శర్మ, కార్తీక్ శర్మలకు హైదరాబాద్ అభినయ కళాక్షేత్రం ప్రతిష్టాత్మక నంది అవార్డు ప్రదానం చేసి పురోహిత రత్న బిరుదుతో ఇరువురిని ఘనంగా సత్కరించారు. సోమవారం అభినయ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనీ ప్రముఖులు దేవీ ఉపాసకులు హాజరై పురోహితులను అభినందించారు. పురోహిత సేవల ద్వారా ఆధ్యాత్మిక రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న అభిలాష్ శర్మ, కార్తీక్ శర్మలకుఅరుదైన గౌరవం దక్కడం మునుగోడు గ్రామ నికి గర్వకారణం అని మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. నిర్వాహకులుమాట్లాడుతూ, సంప్రదాయాలను పరిరక్షిస్తూసమాజానికి మార్గ నిర్దేశం చేస్తున్న పురోహితులను ప్రోత్సహించడం లక్ష్యమని పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు



**కట్టంగూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఏ పుష్పలత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో 482 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు రావడంతో సోమవారం సర్వే చేపట్టారు.ఆమె సర్వేను పరిశీలించి మాట్లాడారు. సర్వే రిపోర్టు వచ్చిన తర్వాత ఆక్రమణ నిజమైన తేలితే ప్రభుత్వభూమిని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఈ సర్వేలో మండల ఆర్ ఐ జీవీఎస్ రామారావు, డిఐ పవన్, మండల సర్వేయరర మధు, జిపిఓ మహమ్మద్ అల్లావుద్దీన్ ఉన్నారు.

# పసిగుడ్డును కాళ్లతో తొక్కి చంపడం వ్యవస్థను నడుపుతున్న నేతల అహంకారం




**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రం నందు నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మూడు రోజుల క్రితం టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించిన కారణం గా రెండు నెలల పసిబిడ్డని కాలు తో తన్ని చంపన ఘటన కు నిరసనగా చౌరస్తా నందు కోవొత్తులతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ చాకలి కులస్తులు ఐన గణేష్, చంద్రకళ,మౌనిక ల పై అదే గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి,సతీష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,మధు అధికార పార్టీ వర్గం అంతా రాయలేని భాష తో బూతులు తిడుతూ దురహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేశారు, మరియు రెండు నెలల పసిబిడ్డని కాలు తో తన్ని చంపారు. ఈదురహంకార సంఘటనను బీసీ, ఎస్సీ,ఎస్టీ జేఏసీ తీవ్రంగా ఖండిస్తుంది. వెంటనే నిందితులపై మర్డర్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తుంది. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ,కలెక్టర్ వెంటనే బాధితులకు భద్రత కల్పించాలి వారికి తగు నష్టపరిహారం చెల్లించాలి, వారికి వైద్యం చేయించాలి అని డిమాండ్ చేస్తున్నాం, ముఖ్యమంత్రి జిల్లా లో జరిగినందుకు వెంటనే జోక్యం కల్పించుకొని నిందితులపై చర్యలకు ఆదేశించాలని డిమాండ్ చేస్తున్నాం అని కోరారు ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ నాయకులు అవిరెండ్ల నాగేంద్ర బాబు పల్లెపంగు నాగరాజు రజక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొమరాజు లక్ష్మయ్య లాయర్ విశ్వనాథం తకెళ్ళ నాగార్జున రజక సంఘం నాయకులు నాగమ్మ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



సూర్యపేట క్రైమ్, మేజర్ న్యూస్: పట్టణంలోని సాయి గౌతమికాలేజీ నందు జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎ. వెంకట్ ,టూటౌన్ ఎస్సై ఎ.శివతేజ్ ల సమక్షములో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ 2026 ప్రోగ్రాం నిర్వహించారు.ఈ ప్రోగ్రాం కు ముఖ్య అతిదిగా సూర్యాపేట జిల్లా అడిషనల్ ఎస్పి శ్రీ రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతు.విధ్యార్థులకు రోడ్ సేఫ్టీ గురించి, హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతగురించి, సీట్ బెల్ట్ భద్రత గురించి, మధ్యము సేవించి.వాహనాలు నడిపినచో జరిగే ప్రమాదాల గురించి, ఓవర్ లోడ్ గురించి పూర్తి సమాచారమును తెలియపరచనైనది. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటై మీ బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని. మీరు బాగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని కోరారు.ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకట్ ,టూ టౌన్ ఎస్ఐ శివతేజ,సాయి గౌతమి కాలేజీ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు సిబ్బంది ఉన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అధ్యక్షుడిగా కొంతం రామకృష్ణరెడ్డి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధి ధర్మోజీగూడెం గ్రామ శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ నూతన కమిటీనీ సోమవారం ఎన్నుకున్నారు. ఆలయం ప్రాంగణంలో మాజీ ఆలయ కమిటీ అధ్యక్షుడు పక్కిరు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సర్పంచ్ జువ్వి నర్సింహా సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు.నూతన అధ్యక్షుడిగా కొంతం రామకృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గునుగంటి స్వామిగౌడ్, ఉపాధ్యక్షులుగా జాల మల్లేష్ యాదవ్, ఊదరి శంకర్, పగిల్ల లింగారెడ్డి, కొంతం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా సురకంటి సునీల్ రెడ్డి లను ఎన్నికున్నారు.సభ్యులుగా శివ, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, పెద్దులు, సతీష్ గౌరవ సలహాదారులుగా కొంతం బుచ్చిరెడ్డి కొంతం కృష్ణారెడ్డి, సునీల్,శశిరేఖ లను నియమించారు.నూతన కార్యవర్గంను సర్పంచ్ నర్సింహా, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి లు సన్మానం చేశారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# వార్డు కౌన్సిలర్లకు సన్మానం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**పుర కేంద్రంలోని రాంనగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా పురపోరులో విజయం సాధించిన 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి యాదవ్,13వ వార్డు బత్తుల వాణి విప్లవ్, 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లల మర్రి మధుసూదన్ లను అసోసియేషన్ అధ్యక్షులు బోదుల యాదగిరి అధ్యక్షతన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు జటంగి కృష్ణ, బొమ్మిరెడ్డి సంజీవ రెడ్డి, యూత్ గౌరవ అధ్యక్షుడు చింతల బాబు,బోదుల లింగస్వామి, శ్యామల లింగస్వామి, ఎర్రసాని శేఖర్, ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, విలేకరులు బోదుల నరేష్,స్వామినాథం పాల్గొన్నారు.

# క్రీడల్లో ఆరు మెడల్స్ సాధించిన కానిస్టేబుల్ పావని



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరిజిల్లా, యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెం దిన వాసర్ల పావని నాల్గవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహించిన క్రీడ ల్లో అనేక మెడల్స్ సాధించి తన ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్ట డీఎస్పీ శ్రీనివాస్‌నాయుడు ,సిఐభాస్కర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సహచర పోలీసులు, అధికారులు ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాం క్షిం చారు. క్రీడల్లో ఆమె సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణమని తెలిపారు.కబడ్డీలో గోల్డ్ మెడల్, షాట్ పుట్ లో గోల్డ్ మెడల్, చేయి కుస్తీ పోటీలో గోల్డ్ మెడల్,వాలీబాల్ సిల్వర్,బ్యాడ్ మెంటేన్ బ్రాంజ్ మెడల్,ఉమెన్ డబుల్స్ బ్రాంజ్, మిక్స్ డబుల్స్‌ఓ బ్రాంజ్ మొత్తము ఆరు మెడల్స్ ని కైవసం చేసుకుంది..కాగా జమ్మూ కాశ్మీర్ లో నిర్వహించే కబడ్డీ పోటీలకు పావని ఎంపికయ్యారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతన పరిష్కరించాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు .ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు .అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి, నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు.సోమవారం మొత్తం 138 వ్యాధులు రాగా రెవిన్యూ శాఖకు 78 , తక్కిన 60వివిధ శాఖలకు చెం దిన ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు..రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీని వాస్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, చండూరు ఆర్టీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డి ఓ. రమణారెడ్డి,జిల్లా అధికారులు ప్రజలవద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలి



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ నేరేడుచర్ల మున్సిపాలిటీల ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని హుజూర్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అన్నారు.సోమవారం హుజూర్ నగర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు దొంతగాని రాజా రమేష్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు హుజూర్ నగర్ నేరేడుచర్ల మున్సిపాలిటీల చైర్మన్ వైస్ చైర్మన్ లు గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దొంతగాని శ్రీనివాస్ గౌడ్,కొణతం చిన్న వెంకటరెడ్డి,తన్నీరు మల్లికార్జునరావు,నూకల సందీప్ రెడ్డి లను కలసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రెండు మున్సిపాలిటీలు అన్ని రంగాలుగా అభివృద్ధి జరగాలని ఆ స్థాయిలో రెండు మునిపాలిటీల పాలకవర్గాలు కృషి చేయాలని కోంరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి లింగం మధు. ఉపాధ్యక్షులు త్రిపురం నరసింహ రెడ్డి, తండు వెంకన్న, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సాముల వెంకట రెడ్డి టీవీ9. టీయూడబ్ల్యూజే హెచ్ 143 నియోజకవర్గ అధ్యక్షుడు త్రిపురం రమేష్ రెడ్డి,10 టీవీ శంకర్,బిగ్ టీవీ వెంకటరెడ్డి,టీవీ 5 ఆది నారాయణ, ఎబిఎన్ తండు నరేష్ కుమార్,మహా టీవీ దొంతగాని రమేష్,రాజ్ న్యూస్ కంపాటి సందీప్,బిఆర్ కె న్యూస్ బాలు, సివిఆర్ నరసింహా రావు,99 టీవీ శ్యామ్,స్వతంత్ర న్యూస్ మహేష్,మెగా 9 నారపరెడ్డి లు పాల్గొన్నారు.

# టైర్ల కంపెనీ మూసివేయాలని వినతి పత్రం

**బొమ్మల రామారం, మేజర్ న్యూస్ :**రంగాపురం గ్రామానికి అతి దగ్గరగా మెరుపు చెరువు కట్ట వెనకాల నిబంధనలకు విరుద్ధంగా పొగ వెదజల్లుతూ ఊపిరి ఆడకుండా చేస్తున్న ఎన్ అండ్ ఎన్ టైర్ల కంపెనీ మీద తగు చర్యలు తీసుకోవాలని తక్షణం తీవ్రమైన కాలుష్యం వెదజల్లుతున్న దీనిని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఆ గ్రామస్థులు ప్రజా ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందాలాది టైర్లు కాల్చడం వల్ల వచ్చే దుర్వాసన వల్ల తరచూ జలుబు అలెర్జీ వస్తూ అనారోగ్యం పాలవుతున్నామని తెలిపారు. చిన్న కంపెనీని ఎలాంటి అనుమతులు లేకుండా విస్తరించడం వల్ల ఎక్కువ కాలుష్యం,పొగ రావడం క్యాన్సర్ లు వచ్చే అవకాశం ఉందన్నారు.అసలు టైర్లు కాల్చే పరిశ్రమలకు పైరాలసిస్ ఇండస్ట్రీలకు అనుమతులు ఎలా ఇస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రాణాలకు ప్రమాదం ఉందని జీవించే హక్కును కాలరాస్తున్నారని తక్షణం మూసీవేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు మైలారం జంగయ్య,వార్డు సభ్యులు ఠాకూర్ రాజేందర్ సింగ్, ప్రవీణ్, లక్ష్మారెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జెసిబితో పిచ్చి మొక్కలు తొలగింపు

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ చైతన్య స్కూల్ బజార్ నందు 11వ వార్డులో సొంత ఖర్చులతో పనులను ముమ్మరంగా చేయిస్తున్న కౌన్సిలర్ మహమ్మద్ షాహిన్ మాట్లాడుతూ వార్డు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఖాళీ ప్లాట్లలో పెరుగుతున్న పిచ్చి మొక్కలు తొలగించి డ్రైనేజ్ వాటర్ కాళీ ప్లాట్లలో నిల్వ ఉండాకుండా చర్యలు తీసుకుంటానని దోమలు బెడద లేకుండా మురికి కాలువల పరివేక్షణనునిరంతరం పారిశుద్ధ కార్మికుల పనులు జరిగేలాచర్యలు తీసుకుంటానని తెలిపారు.

# స్థానికుల వాహనాలకు టోల్ గేట్ రుసుము మినహాయించాలి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** బీబీనగర్ పట్టణానికి చెందిన స్థానికుల వాహనాలకు టోల్గేట్ రుసుమును మినహాయించాలని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గం,స్థానిక ప్రజల తో కలిసి టోల్గేట్ డైరెక్టర్ చంద్రమోహన్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి జిల్లా హెడ్ క్వార్టర్ కావడంతో ప్రతినిత్యం బీబీనగర్ పట్టణానికి చెందిన వాహనదారులు భువనగిరికి రాకపోకలు కొనసాగిస్తుంటారు వెళ్లిన ప్రతిసారి టోల్గేట్ రుసుము వసూలు చేయడంతో పట్టణానికి చెందిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. స్థానికులకు వెంటనే టోల్ రుసుము మినహాయించి, ఉచిత పాసులు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బీబీనగర్ గ్రామ ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని బైపాస్ రోడ్డులో ఎస్బిఐ బ్యాంక్ దగ్గర అండర్ పాస్ వంతెన ఏర్పాటు చేయాలని,ఎయిమ్స్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరుకు సర్వీస్ రోడ్ ఇరువైపుల వెంటనే లైట్స్ ఏర్పాటు చేయాలని,రోడ్డుని వారంలో రెండు రోజులు పరిశుభ్రం చేయాలని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ యజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి,వార్డు సభ్యులు ఆకుల రాజాలక్ష్మి రవీందర్,పంజాల ప్రవీణ్ గౌడ్,మంగ అశోక్,కట్ట వినోద్,నెల్లుట్ల శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఉప్పల్ శ్రీకాంత్ ,దేవరుప్పుల శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికవేత్త సంత్ రవిదాస్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ




**ఆలేరు,మేజర్ న్యూస్:**ఆలేరు పట్టణంలోని శ్రీ రామ కృష్ణ విద్యాలయం లో గొప్ప ఆధ్యాత్మికవేత్త,కవి,సంఘసంస్కర్త సంత్ రవిదాస్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపట పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. సామాజిక సమరసత వేదిక,యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి,సమానత్వం,సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.కార్యక్రమానికి అఖిలభారత కళాప్రముఖ్ మరియు తెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పాల ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై సంత్ రవిదాస్ బోధనల ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషుల మధ్య కులమత భేదాలు ఉండకూడదని,పుట్టుకతో ఎవరూ ఉన్నతులు కాదని,ప్రతి మనిషి తన కర్మల ద్వారా గొప్పవాడవుతాడని సంత్ రవిదాస్ బోధించారు.భగవంతుని చేరుకోవడానికి ఆడంబరాల పూజలు అవసరం లేదని,నిశ్చలమైన భక్తి,సత్యనిష్ఠ,సేవాభావం ఉంటే చాలని ఆయన సందేశం అని పేర్కొన్నారు.సంత్ రవిదాస్ సమాజంలో సమానత్వం,సహోదరభావం,నైతిక విలువలను ప్రోత్సహించిన మహానుభావుడని,ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. సమాజంలో వివక్ష,అసమానతలను తొలగించేందుకు ఆయన బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత కళాప్రముఖ్ బండిరాజుల శంకర్,జిల్లా కన్వీనర్ పులమేని అంబేద్కర్,ఆలేరు మోచీ సంఘం అధ్యక్షులు బెదరకోట దుర్గేశ్,సభ్యులు చంద్రగిరి రమేశ్,చంద్రగిరి లింగం,అలిసేరి వెంకటేశ్,ఉపాధ్యాయులు తరిగొప్పుల రమేశ్,నారగోని భీమేశ్,బొడ్డు రమేశ్,జూకంటి సిద్ధులు,పిస్కె గణేశ్,పంతంగి శివపాల్గొనిసంత్ రవిదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమం ముగింపులో ఆయన బోధనలు సమాజంలో శాంతి,సామరస్యం,సమానత్వం నెలకొల్పాలని ప్రతిజ్ఞ చేశారు.

# మున్సిపల్ విజయంలో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో విజయం సాధించడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్రపోషించిందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా హాజరై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, జిల్లా ఇన్ చార్జ్‌లు వేలిమినేటి సురేష్, రమ్యకృష్ణలతో కలిసి మాటాడారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో పని విధంగానే రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు పని చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటూ ఎన్ని విధాలుగా సహాయా సహకారాలు అందిస్తామని చెప్పారు. జిల్లా యూత్ కాంగ్రెస్ బలోపేతంపై చర్చించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేధిత లక్షాదిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్యారెడ్డి, సోషల్ మీడియా ఇన్ చార్జీ నవీన్ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమార్, విజయ భాస్కర్, నియోజకవర్గాల అధ్యక్షులు కోరుకొప్పుల నరేష్, అబ్దుల్ అజీం, జావిద్ బేగ్, కుక్కడపు మహేష్, వినయ్, పవన్, సుధీర్, వివిధ మండాల అధ్యక్షులు అశోక్, అనీల్, సాయి,ఎల్లేష్, గణేష్, సందీప్ రెడ్డి,మహేందర్ పాల్గొన్నారు.

## వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** 48 వార్డులలో 20వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని 20 వార్డు కౌన్సిలర్ చెంచాల మణిలత శ్రీనివాస్ లు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం 20 వార్డులో పుల్లారెడ్డి చెరువు కట్ట వద్ద ఉన్న మురికి కాలువలో చెత్తను తొలగించారు.ఈ సంద`ర్భంగా మాట్లాడుతూ పుల్లారెడ్డి చెరువు కట్ట వద్ద ఉన్న మురికి కాలువల్లో విపరీతమైన చెత్త పేరుకుపోవడం వలన మురికినీరు పోవడానికి ఇబ్బందిగా ఉందని నా దృష్టికి వచ్చిందని అన్నారు. వెంటనే మురికి కాలువలో ఉన్న చెత్తను తొలగించడం జరిగిందని అన్నారు. వార్డు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంతాగునీటి సమస్యలు, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరించేందుకు వార్డుల్లో పర్యటిస్తూ, సొంత నిధులతో కూడా పనులు చేపడతానని అన్నారు. మున్సిపల్ చైర్మన్ నివేదిత లక్షాధి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ల ఆదేశానుసారం పనిచేస్తామని తెలిపారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు జవాన్ హనుమంతు, యువ నాయకులు చెంచాల నిఖిల్ నాయుడు ఉన్నారు.?

## అంధకారంలో గుండ్రాంపల్లి

**చిట్యాల,మేజర్ న్యూస్:**చిట్యాల మండలంలోని గుండ్రాశీపల్లి జాతీయ రహదారిపై గల సర్వీస్ రోడ్డులో లైట్లు రాక 15 రోజులు అవుతుందని బిఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ వాజిద్ అన్నారు. లైట్లు రాకపోవడంతో గ్రామం అంధకారమయమైందని, పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ జాతీయ రహదారి అధికారులు పట్టించుకోవట్లేదని తెలిపారు.అలాగే అండర్ పాస్ బ్రిడ్జి లో లైట్ లు రెండు నెలల నుండి రావడం లేదని ఆయన అన్నారు.

## బైక్ నడిపే వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి




**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**సోమవారం రోజు అరైవ్ అండ్ అలీవ్ ప్రోగ్రాం లో భాగంగా స్థానికగవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎలగొండ కృష్ణ బైక్ రైడర్స్ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్స్ ఎందుకు ధరించాలి, ఎటువంటి హెల్మెట్స్ ధరిం చాలి ,ప్రమాద సమయంలో హెల్మెట్ వాడడం వల్ల ప్రమాదాల నుండి ఎలా ప్రాణాలు కాపాడుకోవాలి, హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు వాటి పర్యవసానాలు, ప్రైవేట్ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ కి ఖర్చులు గురించి తెలియజేయడం జరిగింది. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకులలో పెట్రోల్ ఇకనుంచి యాదాద్రి జిల్లా నందు కలెక్టర్‌ఉత్తర్వులు మేరకు హెల్మెట్అవగాహన కార్యక్రమాలు,హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకులలో పెట్రోల్ పోయరని తెలిపారు.

## వార్డు సభ్యుల శిక్షణ శిబిరం ప్రారంభం



**చిట్యాల,మేజర్ న్యూస్:** రెండో విడత వార్డు సభ్యుల శిక్షణ తరగతులు సోమవారం మండలంలోని గుండ్రాంపల్లి రైతు వేదికలో ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 పంచాయతీ రాజ్ చట్టం, గ్రామాల యొక్క విధులు నిధుల గురించి గ్రామాల్లో అనుసరిశీచవలసిన విధానం గురించి పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయలక్ష్మి ,ఎంపీఓ కోటయ్య, గుండ్రాశీపల్లి సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న, పంచాయతీ సెక్రెటరీ కృష్ణయ్య , టిఓపిలు పాల్గొన్నారు.

## గ్రామీణ మహిళల స్వయం ఉపాధి కల్పనకు దివిస్ కృషి




**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**గ్రామీణ మహిళల స్వయం ఉపాధి కల్పనకు, ఆర్థికంగా బలపడే విధంగా దివిస్ యాజమాన్యం కృషి చేస్తోందనీ సీనియర్ అధికారి కేశవప్రసాద్ అన్నారు.పుర పరిధి లింగోజీగూడెంలోని కుట్టు మెషిన్ శిక్షణలో నైపుణ్యంపొందిన మహిళలకుదివిస్‌యాజమాన్యం చేయుతగా రూ. 1,18,000 విలువతో కూడిన కుట్టు మెషిన్లు ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలకు ఆర్థిక ఇబ్బందులు తొలగించడానికి దివిస్ సంస్థచే అందించిన కుట్టు మెషిన్లు ఎంతో ఉపయోగపడతాయని అని తెలిపారు.కార్యక్రమంలో లైజన్ ఆఫీసర్ బి కిషోర్ కుమార్, 3వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, దివిస్ ప్రతినిధులు బి గోపి, వి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలి

**యూరియా ఆన్ లైన్ యాప్ ను ఎత్తివేయాలి**

**రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** యూరియాఆన్ లైన్ నమోదు ప్రక్రియను ఎత్తివేసి రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని, లేనిపక్షంలో రైతుల శ్రేయస్సు కోసం,రైతుగాన్యాయపోరాటం చేస్తానని మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రైతుబంధు సమితి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు . సోమవారం స్థానికంగా ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూవ్యవసాయానికి యాసంగి సీజన్ లో ప్రతి ఎక రాకుమూడుబస్తాలయూరియా తప్పనిసరి అవుతుంద న్నారు. తనకు 18 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, యూరియా కోసం ఆన్ లైన్ లోయాప్ ద్వారా దరఖాస్తు చేయగా కేవలం 12 యూరియా బస్తాలే సరఫరా చేశారని, మిగిలిన యూరియా బస్తాలు నేటికీ అందలేదన్నారు. 15 రోజుల తదుపరి మరోసారి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సలహాఇచ్చారని, తద్వారా తీవ్రమైన పంట నష్టం జరగడంతోపాటు పంట దిగుబడి తగ్గుతుందన్నారు. యూరియా నమోదు యాప్ దరఖాస్తు చేసే సమయంలో సెకండ్స్ లలో యాప్ అయి పోతుందన్నారు. సుమారు 90 శాతం మంది రైతులు స్మార్ట్ ఫోన్లులేకుండాఉన్నార ని, అక్షరాస్యత, సాంకేతిక పరిజ్ఞానం తెలియదని  ఆయన అన్నారు. యాప్ ద్వారా యూరియా కొనుగోలు కంటే ట్రాన్స్ పోర్ట్ చార్జీల ధర ఎక్కువైతుందన్నారు. చిన్న రైతులకు, ఎన్నారై రైతుల భూములను కౌలు చేసే రైతులకు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. యూరియా బుక్ చేసుకుంటే ఓటిపి ఎన్నారైలకు వెళుతుందని, ఆలోపే యూరియా స్టాక్ లేదని, యాప్,తొలగిపోతుంద న్నారు. తరచుగా ఆన్ లైన్ లో సర్వర్ వైఫల్యాలు సాంకే తికలోపాలుసంభవిస్తున్నాయన్నారు. ఒకేసారి పెద్ద సంఖ్య లో రైతులు యూరియా బుకింగ్ కోసం ప్రయత్నించిన సమయంలో ఆన్ లైన్ బిజీగా ఉండి నమోదు చేసుకోలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. యూరియా యాప్ నుండి అసైన్డ్ భూము లకు పూర్తి మినహాయింపు ఇవ్వాలని ఆయన ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. యాప్ లో అసైన్డ్ ల్యాండ్ ఆప్షన్ లేకపోవడం వల్ల అసైన్డ్ భూములు సాగు చేసుకునే రైతులు యూరియాకు దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పంటలు పొట్ట దశ కంటే ముందే యూరియా అవసరం చాలా ఉందని, చాలామంది రైతులకు పొట్ట దశలో ఉన్న పంటలకు ఒక యూరియా బస్తా కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కావలసినంత యూరియా వెంటనే అందించాలని, లేకుంటే పంటల దిగుబడి తగ్గుతుందని, రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. వ్యవసాయ ప్రభుత్వ యంత్రాంగం చొరవ తీసుకొని వెంటనే యూరియా యాప్ ను ఎత్తివేయాలని, రైతులకు సరిపడా యూరియాను అందించాలని కోరుతూ వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, వ్యవసాయ శాఖ కమిషనర్ డైరెక్టర్, నల్గొండ జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ నల్గొండ జిల్లా అధికారికి ఈ విషయలపై వినతి పత్రాలను అందజేశామని తెలిపారు. రైతులకు న్యాయం చేసేందుకు, రైతుల పక్షాన న్యాయ పోరాటం చేసేందుకు వెనకాడనని చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన వెంట రైతు ప్రతినిధులు హాతిరాం నాయక్, మాజీ సర్పంచ్ రవీందర్ ఉన్నారు.

## చిన్నారి ప్రాణాలు తీసిన దోషులను శిక్షించాలి



**చిట్యాల,మేజర్ న్యూస్:** కుల దురహంకారం తో పసి కందును కాలుతో తొక్కి ప్రాణాలు తీసిన దోషులను గుర్తించి, కఠినంగా శిక్షించాలని సిఐటి యు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రుద్రారపు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణంలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు నిరసన వ్యక్తం చేసి,కుల దురహంకారుల దృష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. కుమ్మెర లో జరిగే మల్లన్న జాతర సమయంలో గుడి నిర్వాహకులుగా ఉన్న అగ్రవర్ణ పెత్తందార్లు రజక వృత్తిదారుల కుటుంబాలపై దాడులు, దౌర్జన్యాలు చేయడమే కాకుండా పసిపాప ప్రాణాలను బలిగొన్న దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా,రజక సంఘం మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్,కెవిపియస్ జిల్లా నాయకులు బొడ్డు బాబు రావు,బి సి సంఘం నాయకులు ఎడ్ల మహా లింగం, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు సైదులు, బిక్షం, శంకర్, స్వామి పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ సర్టిఫికెట్ అందుకున్న కొత్త లక్ష్మణ్




**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** హైదరాబాద్ హరిహర కళాభవన్ లో మెగా ఇంపాక్ట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంతో మంది స్పీకర్స్ తమ అనుభవాలను ఇతరులకు పంచుతూ ఇప్పటివరకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ కంప్లీట్ చేసి స్కూల్స్ విద్యార్థులకి మోటివేషన్ క్లాసెస్ కండక్ట్ చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్స్ అందజేశారు  నేరేడుచర్లకు చెందిన కొత్త లక్ష్మణ్ శ్రీ జగన్ గురువుచేతుల మీదుగా  సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి గురూజీ విశ్వనాథ్ జెడి లక్ష్మీనారాయణ  జహ్వాల్, అమోక్ దేశపతి, ప్రమీలఅర్జున్ వీరితోపాటు నల్గొండ రీజియన్ నుంచి నేషనల్ ప్రెసిడెంట్ సాయి కిరణ్ అంజిరెడ్డి నారిజిస్టర్ వీరవిల్లి శ్రీలత, సరిత భవాని బాలు తదితరులు ఎంతోమంది పాల్గొన్నారు.

## పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సూర్యాపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాము అని మున్సిపల్ చైర్మన్ నివేదిత లక్షాధి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 46, 47 వార్డులలో 50 లక్షల వ్యాయాంతో నాలా కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 ఫీట్ రోడ్డు విద్యార్థులకు నిలయమని, అక్కడి నుండి పిల్లలు అవతలి రోడ్డుకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి కోసమే ఈ కల్వర్టు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. నీటిపారుదల పౌరసరపాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ కుందూర్ రఘువీర్ రెడ్డి సహకారం తీసుకొని ముందుకు వెళ్తామని అన్నారు. 48 వార్డులలో ఎన్నికల ముందు పలు సమస్యలు వచ్చాయని వాటన్నిటిని కూడా పరిష్కరిస్తామని వారు తెలిపారు.  ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఈ ఈ కిరణ్, డి ఈ సత్య రావు, ఏఈ తిరు మలేష్, కౌన్సిలర్స్ కుమ్మరి కుంట్ల వేణు గోపాల్, నాగుల వాసు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్ అలి,జిల్లా వాణిజ్య సెల్ చైర్మన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరు వెంకన్న గౌడ్, అయూబ్ ఖాన్, రాచకొండ శ్రీనివాస్, దంతాల సాయి నవీన్, దంతాల వీరయ్య, అంతటి జానీ, బషీర్, సాజిద్, పిడమర్తి ఉపేందర్, నరేందర్ నాయుడు, పిల్లల నాగరాజు, కుమ్మరికుంట్ల కిషోర్, వార్డు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులు చెల్లించిన సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల,మేజర్ న్యూస్:**సమాజ సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుండే తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్  మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో పరీక్ష ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న 39 మంది పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులను స్వయంగా చెల్లించారు. విద్యార్థుల భవిష్యత్తు విద్యపై ఆధారపడి ఉంటుందని, డబ్బుల కొరత వల్ల ఎవరూ చదువు ఆపకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు సంజయ్ దాస్ గౌడ్ తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది పెద్ద ఊరట కలిగించే నిర్ణయమని స్థానికులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంజయ్ దాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం  సామాజిక సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సంజయ్ దాస్ గౌడ్  తెలిపారు. ఈ కార్యక్రమలో ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీల, పీఆర్ టియు రాష్ట్ర నాయకులు బాదం బిక్షపతి తెలంగాణ ఉద్యమ నాయకులు జోగు లింగస్వామి, జిట్ట మల్లేష్, ఉపాధ్యాయులు చెలకరాజు శ్రీనివాస్, నర్రా సరళ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**పాలకీడు, మేజర్ న్యూస్:**సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో కస్తూరిభా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పాలకీడు 8వ వార్డు నెంబర్ ఎస్ కె జానీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి చేశారు ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ, పరీక్షలు అనేవి జీవిత ప్రయాణంలో ఒక ముఖ్యమైన మెట్టు. విద్యార్థులు ధైర్యంగా, నిబద్ధతతో పరీక్షలు రాస్తే ఉన్నత ఫలితాలు సాధించగలరు” అని సూచించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి, భవిష్యత్తులో గొప్ప ప్రయోజకారులుగా ఎదగాలన్నారు,పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రోత్సాహంగా పరీక్షా ప్యాడులను పెనులను బహుమతిగా అందజేశారు. జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సుజాత,సామజిక కార్యకర్తలు, నాగరాజు, నవీన్, చంటి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్ పోటీలకు కానిస్టేబుల్ బేబీ శాలిని ఎంపిక..



కనగల్, మేజర్ న్యూస్:  కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో నిర్వహించే ఆల్ ఇండియా 74 వ పోలీస్ వాలీబాల్ క్లస్టర్ పోటీలకు నల్గొండ జిల్లా కనగల్ మండలం పోలీస్ స్టేషలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బేబిషాలీని ఎంపిక అయింది. చింతపల్లి మండలం, వింజమూరు గ్రామానికి చెందిన నిమ్మ బేబిషాలని, జాతీయ పోటీలకు రాష్ట్రం తరపున పాల్గొంటున్న బేబీ శాలిని చండూర్ సీఐ ఆదిరెడ్డి, కనగల్ ఎస్సై రాజీవ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు.

# రెండు నెలల చిన్నారిని హత్య చేసిన పెత్తందారులను కఠినంగా శిక్షించాలి

## సిపిఎం ఆధ్వర్యంలో వెల్లంకిలో నిరసన



**రామన్నపేట, మేజర్ న్యూస్:**నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో గుడిలోకి ప్రవేశిస్తున్న రజక సామాజిక వర్గానికి చెందిన కీర్తన కుటుంబం పై దాడి చేసి రెండు నెలల పాపను హత్య చేసిన గ్రామ పెత్తందారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. వెల్లంకి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కేంద్రంలో సిపిఎం కార్యకర్తలు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులం పేరుతో రాష్ట్రంలో అనేక చోట్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్న పాలకులు నిమ్మకు నీరతునటు వివరించడం సరికాదని మనువాదం పేరుతో మతం పేరుతో కిందివర్గాల వారిని అంటరాని వాళ్ళుగా చూడడం వారిపై దాడులు చేయడం గత కాలం నుండి వస్తుందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుల దురహంకార హత్యలు జరగకుండా కఠిన చట్టాలను అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం చేతగానితనంతో ఇలాంటి హత్యలు జరుగుతున్నాయని ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించాలని కులతత్వాన్ని దూరం చేయాలని రెండు నెలల పాపను హత్య చేసిన గ్రామ పెత్తందారులపై హత్య కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి కీర్తన కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని అన్నరు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, జంపాల అండాలు, కందుల హనుమంతు, కల్లూరి నగేష్,గ్రామ శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, గన్నేబోయిన విజయ భాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, బోడిగే రజిత, గొరిగే సోములు, వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్, ఎండీ రషీద్, వెల్లంకి గ్రామ నాయకులు కర్రె సంతోష్, ఆవనగంటి స్వామి,బర్ల బాబురావు,ఎర్రోళ్ళ నర్సింహా, తాటిపాముల సంతోష ,తాటిపాముల మహేష్,కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల వనిత, ఆవనగంటి వెంకటమ్మ, తాటిపాముల నవీన్, కరకంటి మల్లయ్య, పున్న దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాలు నివారించడం, ప్రమాదాలలో ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వారం రోజు లపాటు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుంది అని ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపినారు. ఈ సందర్భంగా అత డు మాట్లాడుతూ దీనిలో భాగంగా తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక మైనారిటీ గురుకుల విద్యాలయం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదం సంభవించడం అంటే ఒక కుటుంబం రోడ్డు పాలవడమని ఇలాంటి సంఘటనలు నిత్యం అనేకం చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే అవగాహన ముందస్తు జాగ్రత్తలే మార్గమని తెలిపారు. విద్యార్థి దశ నుండే సామా జిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ పట్టుదలతో కృషి చేయాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని కోరారు.

# మోడల్ స్కూల్లో రోడ్డు భద్రతపై అవగాహన



**నాగారం, మేజర్ న్యూస్:**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో ఎస్పీ ఆదేశాల మేరకు నాగారం మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక నాగారం ఎస్సై చిరంజీవి హాజరైనారు,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని రోడ్డు భద్రతకు సంబంధించి అందరూ జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డును దాట వలెను.ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలి,మద్యం సేవించి వాహనాలు నడపరాదు ఒకవేళ నడిపినట్లయితే జరిమానాలతో కూడిన ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందన్నారు , ఆటోలలో పరిమితికి మించిన ప్యాసింజర్స్ తో ప్రయాణం చేయకూడదు,కారు నడుపు సమయంలో ప్రయాణముకు సీట్ బెల్టు మొదటి అడుగు అని అన్నారు అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్సు లేనటువంటి వారు మరియు 18 సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడపరాదు,ఒకవేళ నడిపినట్లయితే అది చట్టరీత్య నేరం అన్నారు అదేవిధంగా 18 సంవత్సరాలు నిండని పిల్లలకు తల్లిదండ్రులు కానీ ఇతరులు కానీ వాహనాలు ఇచ్చినట్లయితే వాహనం ఇచ్చిన వారికి 25వేల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు వాహనం యొక్క ఆర్సీ మరియు వాహనం యొక్క ఆర్సి ఒక సంవత్సరం వరకు సీజ్ చేయబడుతుందని,మనదేశంలో మన దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో 80% రోడ్డు ప్రమాదాలు మానవతప్పిదాల వల్లనే జరుగుతున్నాయని తెలిపారు.జాతీయ రోడ్డు భద్రత సంబంధించి అన్ని పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వేముల బాలరాజు ఉపాధ్యాయులు సోమ సుందర్ లింగరాజు రవి కృష్ణ నాగరాజు వీరన్న అశోక్ కలింగయ్య మహేష్ లింగయ్య వెంకన్న నరేష్ పిడి మహేష్ సాయిరాం సాధన రాధా విజయలక్ష్మి హసీనా సుమారాణి తిరుమల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**మూడో వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా మని అవార్డు కౌన్సిలర్ సులువా నాగలక్ష్మి చంద్రశేఖర్, 25 వ వార్డ్ కౌన్సిలర్, మూడో వార్డు కోఆర్డినేటర్ కోతి సంపత్ రెడ్డి లు అన్నారు. సోమవారం మూడో వార్డులోని ఎన్జీవోస్ కాలనీ గణేష్ నగర్ లో మున్సిపల్ సిబ్బందితో వీధిలైట్లను ప్రిపేర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల్లో ఆయా కాలనీలో ఉన్న వీధిలైట్లు అన్నింటిని మరమ్మతులు చేయిస్తామని, నూతన సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని, వాటిలో సీసీ కెమెరాల సంఖ్య పెంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ పులిచింతల వెంకటరెడ్డి, సులువ భవాని నరేష్ పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తా



కోదాడ, మేజర్ న్యూస్: కోదాడ పట్టణం లోని శ్రీరంగాపురం వద్ద ఉన్న అభయాంజనేయ స్వామిఆలయాభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం లో శాంతి సామరస్యాలు, స్నేహ భావాలు పెంపొందుతాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి అన్నారు. సోమ వారం కోదాడ పట్టణ పరిధి లోని శ్రీరంగా పురం లో అభయ ఆంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం లో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు తో కలిసి పాల్గొన్నారు. అనంతరం మాటాడుతూ ధర్మ రక్షణ కు ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహద పడుతా యన్నారు. దేవాలయాల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆలయాల లకు నిధులు మంజూరు చేసి పునర్ వైభవం తెస్తామన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు.ఆధ్మాత్మిక కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు. అనంతరం అన్న దానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవరం మల్లీశ్వరి వార్డు కౌన్సిలర్లు , ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు ఉన్నారు.

## శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భూధాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కుల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ 23వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారము దేవాలయ నిర్వాహకులు ,చైర్మన్ కోట పుష్పలత మల్లారెడ్డి ఆధ్వర్యంలో ధ్వజారోహణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గట్టు పాండురంగారెడ్డి, అధ్యక్షులు పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు కోట అజిత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూకల లింగస్వామి యాదవ్, సభ్యులు రంగ మధు ,కోట భూపాల్ రెడ్డి, కోట సత్తిరెడ్డి, కట్కూరి శ్రీనివాస్ గౌడ్, వేణు గోపాల చారి ,మదన్మోహన్ రెడ్డి, రంగారెడ్డి ,నవీన్, తిరుమలేష్ యాదవ్, రాములు ,పారిజాత ,భార్గవి, ఐశ్వర్య ,మంజుల, మాధవి , దేవాలయ ప్రధాన అర్చకులు వంశీ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## హాయ్ చిట్టితల్లి- అంగన్వాడికి వెళ్తున్నావా.



**కోదాడ, మేజర్ న్యూస్:** అధికారిక కార్యక్రమాలతో నిత్యం బిజీగా ఉండే అధికారులు అప్పుడప్పుడు సందర్భాలను బట్టి ప్రజలతో పాటు చిన్నారులతో పెద్దలతో సరదాగా మాట్లాడుతూ మంచి చెడులు పంచుకుంటూ ఉంటారు. ఆ కోవలోనే సోమవారం కోదాడ లోని అంబేద్కర్ కాలనీకి వచ్చిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం తిరిగి వెళ్తుండగా, దారిలో తల్లి ఒడిలో ఉన్న చిన్నారిని చూసి చిరునవ్వుతో పలకరించి బుగ్గ మీద చెయ్యి తో తాకి ముద్దు పెట్టుకో వడంతో ఆ చిన్నారి ఒకసారి గా కలెక్టర్ ను చూసి చిరునవ్వులు చిందించ డంతో కలెక్టర్ కూడా చిరునవ్వు చిందించి మంత్రముగ్ధుడు అయ్యాడు. పాప పేరు అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఆమెను అంగన్వాడీకి పంపిస్తు న్నారా లేదా అని ఆరా తీశారు. కలెక్టర్ స్వయంగా ఆగితమను పలకరించడంతో ఆ తల్లి ఆనందానికి అవధులు లేవు. అధికారులంటే కేవలం ఆదే శాలు ఇచ్చేవారే కాదు, ప్రజల బాగోగులు చూసేవారని ఆయన మరోసారి నిరూపించారు.